విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 11 అక్టోబర్ 2024 | పేజీలు :4 వేల : 2.00


# సీఎంకు థ్యాంక్స్ చెప్పిన రాష్ట్ర గురుకుల కాంట్రాక్టర్లు




**మన వార్త** సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర గురుకుల కాంట్రాక్టర్లు థ్యాంక్స్ చెప్పారు. తమకు రావాల్సిన రూ.1,100 కోట్ల బకాయిలను ఒకేసారి విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలోని గురుకులాలకు కావాల్సిన పప్పు, పాలు, కిరాణా, కూరగాయలు, గుడ్లు, స్టేషనరీ సరఫరా చేస్తున్నామని, తమ బకాయిలు విడుదల చేయాలని గతంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి విన్నవించామన్నారు. అయితే, వారు చెప్పిన గడువు తేదీ కన్నా ముందే బకాయిలు విడుదల చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఇలా ఒకేసారి పెద్ద మొత్తంలో బకాయిలు విడుదల చేయలేదన్నారు. ఈ మీటింగ్ లో ఉపాధ్యక్షుడు ఆనంద్, సభ్యులు అశోక్, దుర్గా ప్రసాద్, రమేశ్, అజీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక
# ఘనంగా బతుకమ్మ వేడుకలు





**మన వార్త** సద్దుల బతుకమ్మ వేడుకలు జమ్మికుంట పట్టణం తోపాటు మండలంలో ఘనంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక కాగా, ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవం ఆడపడుచులు సద్దుల బతుకమ్మ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. వర్షా ప్రభావంతో కాస్త నిరుత్సాహపడ్డాడు. పిత్ర అమావాస్య నుండి ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు కొనసాగి, సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగిశాయి. తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రకృతిలో దొరికే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడి పాడి, అత్యంత భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజిస్తూ. అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకునే పండుగ గా నిలుస్తుండగా ఉత్సవాలలో బతుకమ్మ వేడుకలకు మహిళలు భారీగా హాజరయ్యారు.ఉదయాన్నే తంగేడు, రాచగుమ్మడి, గోరింట, కట్ల, సీతమ్మ జెడలు, గులాబీలు, మందారాలు వంటి వివిధ రకాల పూలతో మహిళలు, బతుకమ్మలను అందంగా పేర్చారు. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను ఒకచోట పెట్టి బతుకమ్మ ఆడి పాడారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. మున్సిపల్ పరిధిలోని డిగ్రీ కళాశాల మైదానం, నాయిని చెరువు వద్ద,కొత్తపల్లి లో బతుకమ్మ ఆడుకోవడానికి మున్సిపల్ అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.బతుకమ్మ ఆడే ప్రదేశాల వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సేఫ్టీ మోకులతో గీతకార్మికులకు పూర్తి రక్షణ – పొన్నం



**మన వార్త** గీత కార్మికులకు సేఫ్టీ మోకులతో రక్షణగా ఉంటుందని, గీత కార్మికుల శ్రేయొస్సు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం కరీంనగర్ పట్టణంలోని రామగుండం బైపాస్ రోడ్డులో కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకుల) పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.రెండు లక్షల మందికి కిట్లు…ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1500 కిలోల బరువులను కూడా తట్టుకునే విధంగా ఈ సేఫ్టీ కిట్లను తయారు చేసినట్లు తెలిపారు. గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కిన వారి ప్రాణాలు రక్షించుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మొదటి దశలో హైదరాబాద్ మినహా 100 నియోజకవర్గాల్లో 10 వేల కిట్లు పంపిణీ చేస్తామన్నారు.ఎల్లమ్మ తల్లి బిడ్డగా ఈభూమి కాపాడే బాధ్యత తనేదేనని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు ఈ జిల్లాలో మూడు వచ్చాయని తెలిపారు. హుస్నాబాద్ ,మానకోడూరు , మంథని లకు కాంప్లెక్స్‌లు వచ్చాయని, ఇందుకు రూ. 180 కోట్లతో భవనాలు నిర్మాణం ,మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

## అధికారిక లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు




**మన వార్త** టాటా గ్రూప్ చైర్మన్, బిజినెస్ లెజెండరీ రతన్ టాటా అంత్యక్రియలు గురువారం సాయంత్రం ముంబైలో జరిగాయి. అధికారిక లాంఛనాలతో కేంద్ర ప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వాలు అంత్యక్రియలు నిర్వహించాయి.రతన్ టాటా అంతిమ రతన్ టాటా పార్సీ కావడంతో అతని అంత్యక్రియలు పార్సీ సంప్రదాయం ప్రకారం జరిగాయి. పార్సీలు.. హిందువులు, ముస్లిం వలె దహనం చేయడం గానీ, పాతిపెట్టడంగానీ చేయరు. వారు పార్థివ దేహాన్ని ప్రకృతికి బహుమతిగా ఇస్తారు. దహనం చేయడం లేదా పూడ్చిపెట్టడం ప్రకృతి మూకాలైన నీరు, గాలి, అగ్నిని కలుషితం చేస్తాయని జోరాష్ట్రియన్లు నమ్ముతారు. పార్సీ సంప్రదాయంలో అంత్యక్రియలు ఇలా.. పార్థివ దేహాన్ని కడిగి, పార్సీ సాంప్రదాయ దుస్తులైన సుద్రే, కుస్తి అని పిలువబడే తెల్లటి కవచంతో చుడతారు నడుము చుట్టు పవిత్ర తాడును కడతారు. మృతదేహాన్ని అంతిమ యాత్ర తీసుకెళ్లేముందు పార్సీ పూజారులు ప్రార్థనలు , ఆశీర్వాదాలు నిర్వహిస్తారు. మరణించిన వ్యక్తి ఆత్మ మరణాంతర జీవితంలోకి సజావుగా మారడానికి ఈ ఆచారాలు నిర్వహిస్తారు. ఈ ప్రార్థనల్లో కుటుంబ సభ్యులు, సన్నిహితులు తరలివస్తారు. అనంతరం దఖ్మా అనే టవర్ ఆఫ్ సైలెన్స్ వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్తారు. పార్థివ దేహాన్ని దఖ్మాపై ఉంచుతారు. అక్కడ రాబందువులకు అందుబాటులో ఉంటుంది. అయితే రాబందుల జనాభా తగ్గిపోవడం కాలలానుగుణంగా వస్తున్న మార్పుల్తో పార్సీలు ఈ సంప్రదాయానికి బదులుగా ఎలక్ట్రిక్ దహన సంస్కారాలకు ప్రాధాన్యత నిస్తున్నారు. కొన్ని చోట్ల సౌరకేంద్రీకరణలను వినియోగిస్తున్నారు.

# టీ తాగేవారు అలర్ట్
## నకిలీ టీ పొడి ముఠా గుట్టురట్టు




**మన వార్త** రోడ్డు పక్కన టీ తాగుతున్నారా.. తస్మాత్ జాగ్రత్త. పని ఒత్తిడితో కాస్త రిలాక్స్ కావడం కోసం టీ తాగుతుంటారు. టీ తాగడం వల్ల మైండ్ రిఫ్రెష్ అవుతుందని..వేడి వేడిగా గుంజుతుంటారు. అయితే.. ఈ భయంకరమైన కథనం వింటే.. మీరు రోడ్డు పక్కన టీ తాగడమే మానేస్తారు. అధికారులు చేసిన సోదాలు ఈ భయంకరమైన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చాయి. నగరంలో టీ దుకాణాలకు తక్కువ ధరకు కల్తీ టీ పొడి సరఫరా చేస్తున్న ముఠాను పట్టుకున్నారు టాస్క్ ఫోర్స్ పోలీసులు. కల్తీ టీ పొడి తయారు చేసి దుకాణాలకు విక్రయిస్తున్న ముగ్గురు కల్తీ రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. బాలానగర్ లోని ఫతేనగర్ కు చెందిన జగన్నాథ్ అనే వ్యక్తి కోణార్క్ టీ పౌడర్స్ సేల్స్ సప్లై పేరిట వ్యాపారం చేస్తున్నాడు. నాసిరకం టీ పొడిని కిలో రూ. 80 నుంచి 100కు కొనుగోలు చేస్తున్నాడు. ఆ పొడిలో కొబ్బరి పీచు, పంచదార పాకం, రసాయనాలు కలిపి కల్తీ టీ పొడిని తయారు చేస్తున్నాడు. దానిని కిలో రూ. 200 నుంచి 250 వరకు అమ్ముతున్నట్లు చెబుతున్నారు అధికారులు. ఒరిస్సాకు చెందిన ప్రతాప్ ప్రధాన్, ఫరీదాలు ఇతని వద్దే పని చేస్తున్నట్లు తెలిపారు. వీరిద్దరు ఇతర షాపులకు టీ పొడి రవాణా చేస్తున్నట్లు చెబుతున్నారు. నిందితులను విచారణ కోసం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు టాస్క్ ఫోర్స్ అధికారులు. కల్తీ టీపొడి వాడకంతో కామెర్లు, టైఫాయిడ్, ఎలర్జీలు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు అధికారులు. కొనుగోలు చేసే ముందు నాణ్యతను పరిశీలించుకోవాలని టాస్క్ ఫోర్స్ అధికారులు సూచిస్తున్నారు.

# వేములవాడలో ఎడ్ల బండ్ల తిప్పుట



**మన వార్త** దసరాకు వేములవాడలోని మహాలక్ష్మి వీధిలో గల జమ్మిచెట్టు వద్దకు ఎండ్ల బండ్లపై వెళ్లడం.. చెట్టు చుట్టూ వాటిని తిప్పడం.. రైతులు, పాడిపంటలు బాగుండాలని మొక్కుకోవడం రెండు దశాబ్దాలుగా జరుగుతోంది.ఈ సంప్రదాయానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ శ్రీకారం చుట్టారు. దీంతోపాటు రాజన్న ఆలయం నుంచి గజవాహనాలపై శ్రీ రాజరాజేశ్వర స్వామి ఉత్సవమూర్తులను మహాలక్ష్మి వీధిలోని జమ్మిచెట్టు వద్దకు తీసుకెళ్లి, చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు. స్వామివారు తిరిగి పురవీధుల గుండా వెళ్తూ ప్రజలకు దర్శనమిస్తారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## లావోస్ చేరుకున్నప్రధాని మోడీ
# 2 రోజుల పర్యటన




**మన వార్త** ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటన కోసం లావోస్‌లోని వియంటియాన్ చేరుకున్నారు. ప్రధాని మోడీకి సెరిమోనియల్ గార్డ్ ఆఫ్ హానర్ లభించింది. ఆసియాన్-భారత్, తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనడానికి ప్రధాని మోడీ గురువారం లావోస్‌కు చేరుకున్నారు.ఆసియాన్ దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఈ పర్యటన కొనసాగనుంది. లావోస్‌లో జరగనున్న 21వ ఆసియాన్ భారత్, 19వ తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోడీ పాల్గొంటారు. లావోస్ పర్యటన ఆసియాన్ దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోడీ పేర్కొన్నారు.ప్రధాని మోడీకి స్థానిక డబుల్ ట్రీ హోటల్‌లో ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. మోడీకి ఎన్నారైలు జాతీయ జెండాలు, కళాకృతులు అందజేశారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి ప్రధాని మోడీ గాయత్రీ మంత్రం సహా వివిధ శ్లోకాలను పఠించారు. బౌద్ధ భిక్షువులతో కలిసి ప్రధాని మోడీ ప్రార్థనలు చేశారు.లావోస్ సంస్కృతి, వారసత్వ కట్టడాలు, ప్రాచీన కళల వివరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని తిలకించారు.

## దుర్గాదేవి (మహా గౌరీ) గా దుర్గా మాత..



**జమ్మికుంట, అక్టోబర్ 10( మన వార్త (ప్రతినిధి ):** జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ లోని 24 వ వార్డు నందు రాజేష్ ఠాకూర్ రాకేష్ ఠాగూర్ ఆధ్వర్యంలో కన్య పూజ చేయడం జరిగింది. అమ్మవారు ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇస్తారని దుర్గామాత' అని తలవగానే మన మదిలో త్రిశూలధారియై దుర్గాష్టమి నాడే 6 నుండి 12 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు పూజ చేసి, తాంబూలాలు, కానుకలు ఇస్తారు. దీన్ని కన్యా పూజ అంటారని వారు చెప్పారు. బాలికల్లో దుర్గాదేవి కొలువై ఉంటుందని నమ్ముతారు. అందుకే తొమ్మిది మంది బాలికలను ఇంటికి పిలిచి వారిని పూజించి ఆశీర్వాదం తీసుకుంటారు.ఇలా చేయడం వల్ల దుర్గాదేవి ఆశీస్సులు పొందినట్టుగా భావిస్తారు. పూజ చేసిన తర్వాత ఖీర్ సమర్పించి దక్షిణ తాంబూలం అందిస్తారు. బొమ్మలకొలువు పేరంటం కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, జమ్మికుంట పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాగూర్, కుటుంబ సభ్యులు బంధువులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాబుద్ధులు సమకూర్చే దైవం సరస్వతీ అమ్మవారు



**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్,అక్టోబర్,10,(మన వార్త)**

నిన్న సాయంత్రం 129 – సూరారం డివిజన్ మార్కండేయ నగర్ లో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పుతో మనలోని అజ్ఞానాన్ని తొలగించే దైవం సరస్వతి అమ్మవారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, కాలనీ వాసులు రవి,నవీన్,కృష్ణ, దీపక్,శ్రీను,డి.కృష్ణ,వెంకీ,విఠల్, అఖిల్,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధి



**శంకరపట్నం,అక్టోబర్ 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ నియమించినట్లు జిల్లా చేర్మన్ కనకం కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాసమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు అలాగే ఇందుకు సహకరించిన రాష్ట్ర సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కు, జిల్లా చైర్మన్ కుమారస్వామితో పాటు మండల ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ఏకం చేసేందుకు,ఉద్యమకారుల ఫోరం బలోపేతం చేసేందుకు పాటుపడతానని పేర్కొన్నారు.

## బతుకమ్మ పండగ సందర్భంగా నూతన చీరలు పంపిణీ




**గంభీరావుపేట అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి**

ప్రకృతిని ఆరాధించే అతి పవిత్రమైన ఆడపడుచుల ఆనంద విందుల, చిందుల ప్రసన్నదైన పండగ బతుకమ్మ పండగ ప్రతి ఇంట జరుపుకునే వారందరి ఆనందం కలిగించడానికి పరిశుభ్రతను అందించి వారి ముఖంలో సంతోషాన్ని చూసి వారి సంతోషంగా భావించి పారిశుద్ధ్య మహిళా కార్మికులకు గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమ నందు బతుకమ్మ పండగ ఆడపడుచుల కానుకగా నూతన చీరలు పంపిణీ చేసిన మా అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నరసయ్య గౌడ్ వృద్ధుల సమక్షంలో పంపించేశారు.ఈ సందర్భంగా నరసయ్య గౌడ్ మాట్లాడుతూ తమ ఆరోగ్య సైతాన్ని లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం భావించే అతి పవిత్రమైన సేవ చేస్తున్న పరిశుద్ధ కార్మికులు గౌరవించడం మనందరి సామాజిక బాధ్యత అన్నారు. వారు అందరి ఆరోగ్యాన్ని ఆశించే ఆరోగ్య సంరక్షకులుగా వారిని గౌరవిస్తూ ప్రతిసారి అన్ని విధాలుగా వారికి అండగా నిలుస్తూ సహకరిస్తూ వారిని గౌరవించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని నర్సయ్య గౌడ్ అన్నారు. చీరలు స్వీకరించిన పారిశుద్ధ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

## అనంతారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక




**-పాల్గొన్న మండల అధికారి ఎంపీడీవో శశికళ...**

**ఇల్లంతకుంట అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో వాడ వాడల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు బతుకమ్మ ఆడారు.ప్రపంచంలో ఎక్కడైనా దేవునికి పువ్వులతో పూజిస్తారు తెలంగాణలో మాత్రం పువ్వులనే దేవతగా కొలుస్తారు.ప్రకృతిని పూజించే పండుగ ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ.బతుకమ్మ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీడీవో శశికళ మహిళలతో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత,పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ప్రణవ్..



**జమ్మికుంట, అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి):** ప్రకృతికి మానవాళి మనుగడకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా వివిధ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆసక్తిగా తిలకించారు.మహిళలకు బతుకమ్మ,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతీ సంవత్సరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని పూలను దేవుళ్ళుగా కొలిచే సంస్కృతి ప్రపంచంలో ఎక్కడా లేదని ఇలాంటి సంస్కృతి తెలంగాణలోనే ఉందని అన్నారు.హుజూరాబాద్, జమ్మికు%శీ%ట పట్టణాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.ఆయనతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకల్లో వరణుడు నేను సైతం అంటూ తన జల్లులతో మహిళల వేడుకలకు ఉత్సాహాన్ని కలిగించగా,అటు ప్రణవ్,ఇటు వరణుడి రాకతో బతుకమ్మ ప్రాంగణమంతా సంబరాలతో మారుమ్రోగింది.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,10,(మన వార్త)**

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు కాలనీలకు చెందిన నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు. పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు.వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఆయన భరోసా కల్పించారు.

## సరస్వతి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,10,(మన వార్త)**

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఎన్.ఎల్. బి.నగర్ లో అమ్మవారి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎన్.ఎల్ .బి నగర్ లోని హనుమాన్ దేవాలయం మరియు బస్తీల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభాకర్ గుప్త, కూన జగన్ గౌడ్, ఆర్.కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గిరిధర్ గౌడ్, ప్రశాంత్, సంపత్ గౌడ్ తదితరులు.పద్మశాలి బస్తీ లో పద్మశాలి బస్తీ లో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్,సాయి, సంతోష్, రాజు, కవిత, జ్యోతి, అనురాధ, జ్యోతి ప్రభ, స్వాతి, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.వల్లభాయ్ పటేల్ నగర్ లో వల్లభాయ్ పటేల్ నగర్ లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కుమార్ యాదవ్, నర్సింహా రెడ్డి, సోహేల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వివేకానంద నగర్ లో వివేకానంద నగర్ లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు స్వప్న,నాగ రాణి, రేణుక, శ్రీహరి,ప్రసాద్,పవన్,శ్రీధర్ రెడ్డి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,బస్వరాజు,శేఖర్ రావు, శౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**-రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన కు రావాల్సిందిగా వినతి...**

**వేములవాడ, అక్టోబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో,వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల, శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలకు,రావలసిందిగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు.యారన్ డిపో ఏర్పాటు చేయాలని దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేస్తూ వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు యారన్ డిపో మంజూరు చేస్తూ 50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గత కొన్ని సంవత్సరాలుగా వారి సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికులు ఎదురుచూస్తున్న వాటిని నెరవేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో మంజూరు చేయడం పట్ల, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఎక్స్‌గ్రెసియా విధి విధానాలు విడుదల చేయడం పట్ల గల్ఫ్ కార్మికులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అహ్మదీపూర్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**-సద్దుల బతుకమ్మ.. వైభవంగా గంగమ్మ చెంతకు గౌరమ్మ...**

**గజ్వేల్ అక్టోబర్ 10, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో ఆదర్శ కాలనీలో బతుకమ్మ పండుగ వేడుకలు భాగంగా గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ పండుగలో తొమ్మిది రోజుల చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు. ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరిగింది వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్లు పూలవనంలా మారాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు నేడు ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణ ఆడపిల్లలందరూ అత్యంత సంతోషంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రాంతానికే సొంతమైన పండుగ .ఇక నేడు బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. తొమ్మిది వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడి పాడి బతుకమ్మలను గంగమ్మ లో నిమజ్జనం చేస్తారు.కులాలకు అతీతంగా, పేద ధనిక తారతమ్యం లేకుండా, చిన్న పెద్ద అందరూ కలిసి ఘనంగా జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగలో భాగంగా గ్రామంలో మహిళలు, చిన్న పెద్దలు తరలివచ్చి గ్రామంలో సందడిగా మొదలైంది.

## సిపిఎం పార్టీలోకి చేరిన పలు కుటుంబాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 10 మన(వార్త ప్రతినిధి)**

మండల పరిధిలోని సింగభూపాలెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు గురువారం సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య సమక్షంలో పార్టీలో చేరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో ప్రజా సమస్యలపై పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని వీటికి ఆకర్షితులైన వారు పార్టీలో చేరారని అన్నారు వీరికి ఎటువంటి సమస్యలు ఎదురైనా పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు పార్టీలో చేరిన వారిలో పగడాల లక్ష్మణ్ పగడాల సర్వయ పగడాల కృష్ణారావు ధూపాటి నర్సింహారావు మాణిక్యం లక్ష్మి కాంతయ్య రాగ సర్వయ రాగ నర్సింహారావు తదితరులు ఉన్నారు

# విద్యుత్ ఆర్టీజన్ లను కనవర్శన్ చెయ్యాలి

**–రాష్ట్ర అధ్యక్షులు నరాటి ప్రసాద్ డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 10 మన వార్తా ప్రతినిధి**




పాల్వంచ.తెలంగాణ రాష్ట్రములో విద్యుత్ రంగం లో పనిచేస్తున్న ఆర్టీజన్ లను బీ ర్ యస్ ప్రభుత్వం సీఎం కెసిఆర్ తీవ్రంగా అన్యాయం చేశారు అని తెలంగాణ ఆర్టీజన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు.గురువారం పాల్వంచ ఏఐటీయూసీ కార్యాలయం లో జరిగిన ఆర్టిజన్స్ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి బానోత్ శంకర్ తో కలిసి సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రము లో 18 వెల మంది భరోసా లేకుండా సమాన పనికి సమాన వేతనం లేకుండా వెట్టి చాకిరీ తో సమీదులు అవుతున్నారు అని అన్నారు ఆవేదన వ్యక్తం చేశారు,గత ప్రభుత్వం చేసిన పాపం ను ఈ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధజన్స్ చేస్తున్న శ్రమ ను గుర్తించి ఏపీ ఎస్ఈ బి రూల్స్ అనుసరించి అందరిని కన్వర్ షన్ చేయాలి అని తక్షణం పదోన్నతి కల్పించి వేతనం సవరించాలి వారు డిమాండ్ చేశారు.ఈ నెల 17 న వరంగల్ లో జరుగు ఆర్టిజన్స్ ధర్నా లో వేలాది మంది పాల్గొనాలి అని కోరినారు.ఈ సమావేశం లో ఆర్టిజన్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె కృష్ణ. శారద. ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఇట్టి వెంకట్రావు, భూక్యా రాములు,పి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నరసన్నపేట లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గజ్వేల్ అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు వివిధ రకాల పువ్వులతో అందంగా బతుకమ్మలు పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఉత్సాహంగా సంతోషంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ అందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రపంచంలో అందరూ పువ్వులతో దేవతలును పూజిస్తే తెలంగాణలో పువ్వులనే దేవతగా పూజించే గొప్ప రాష్ట్రం తెలంగాణ అని సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని గ్రామంలో పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహణ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# తొమ్మిదవ రోజుకి చేరిన బతుకమ్మ వేడుకలు

**వేములవాడ. అక్టోబర్. 10 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**



బతుకమ్మ 8 రోజులు పూర్తి చేసుకోని ,చివరిదైన తొమ్మిదవ రోజుకు చేరుకుంది.ఈ చివరి రోజును సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. 9 వ రోజు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చుతారు. గౌరమ్మను బతుకమ్మ పైన ఉంచుతారు.నువ్వులు, పెసర్లు, వేరుశెనగలు, బియ్యంతో చేసిన సత్తుపిండి, పెరుగన్నం, పులిహోరని భక్తి శ్రద్ధలతో(బతుకమ్మ )అమ్మవారికి సమర్పిస్తారు.యువతులు,ఆడిపాడిన తర్వాత బతుకమ్మను కాలువల్లో, కుంటల్లో, లేదా స్థానిక చెరువులలో నిమజ్జనం చేస్తారు.తెలంగాణ లో పండగ అనగానే గుర్తు వచ్చే పేద్ద పండగ,సద్దుల బతుకమ్మ.అన్నింటి కంటే చాలా విభిన్నంగా ఉంటుంది. ఎనిమిది రోజులతో పోలిస్తే,తొమ్మిదో రోజు పేర్చే బతుకమ్మ ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. బతుకమ్మ అనగానే పూల పండగ,బతుకమ్మ కు ఏ రకాల పూలు అయినా వాడొచ్చు,ఇంతకు ముందు కంటే ఇప్పుడు గునుక పువ్వు, తంగేడు పువ్వు దొరకడం కష్టం అయినా,కిలోమీటర్ల దూరం సైతం లెక్క చేయకుండా మహిళలు అడవిలోకి వెళ్లి అయినా తీసుకొస్తున్నారు.గునుక పువ్వు, తంగేడు పువ్వు దొరుకక పోయిన బంతి, చామంతి పూలతో, బతుకమ్మ తయారు చేస్తున్నారు . మహిళాలు పసుపుతో గౌరీ దేవిని చేసి



పూజిస్తారు. అమ్మవారిని పూజించిన తర్వాత పసుపు తీసుకుని మహిళలు ఒకరికొకరు రాసుకుంటారు.నిమజ్జనం తదుపరి ఇస్తినమ్మ వాయినమ్మ అంటూ ఒకరికొకరు ప్రసాదలు ఇచ్చి పుచ్చు కుంటారు.తొమ్మిదో రోజు సాగే సద్దుల బతుకమ్మ చూసేందుకు ఊరు వాడ అంతా ఒక చోటుకు చేరతారు. మహిళలు అందరూ ఉదయాన్నే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకుని ప్రకృతిలో దొరికే పూలు అన్నింటినీ తెచ్చుకుంటారు. తాంబూలం పళ్ళెం తీసుకుని అందులో అన్ని రంగుల పూలను వరుసలుగా పేర్చుకుంటూ ఉంటారు.

# దుర్గామాతలను దర్శించుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు

**అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి**



అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజాలందరిపై ఉండాలి.దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతలను దర్శించుకోని పూజలు నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అనంతరం ఉత్సవ కమిటీ వారు శాసనసభ్యులు గారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యటా నరసింహ, వెల్జాల్ మాజీ ఎంపిటిసి మల్లెకిడి అంబాజీ ,వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఏ వెంకటరెడ్డి , టి కృష్ణయ్య గౌడ్,వి.రాజు ,గ్రామ కాంగ్రెస్ నాయకులు మదిగట్ల యాదయ్య, ఏ శ్రీనివాస్ గౌడ్, బి రవి కుమార్,టి భాస్కర్, ఎమ్. ఎల్లయ్య, పెంటయ్య, , తలకొండపల్లి, కడ్తాల్ మండలాల, ముఖ్య నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ప్రాణరక్షణకు ప్రత్యేక కిట్లు అందించిన ఏకైక ప్రభుత్వం

**అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి**

తమ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,వారి ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడంతో పాటుగా గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయనిరీతిలో గీత కార్మికుల ప్రాణ రక్షణ కోసం రక్షణ కవచాలను కూడా అందిస్తోందని తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ ప్రొహెబిషన్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచాల'ను పంపిణీ చేసారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కూడా గీత కార్మికుల సంక్షేమాన్ని గురించి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కారణంగానే అనారోగ్యంతో ఉన్న గీత కార్మికులు కల్లు తిరిగి చెట్ల మీద నుంచి జారిపోయినా, ప్రమాదవశాత్తూ చెట్ల నుంచి కిందకు పడిపోయి మరణించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. చెట్లపై నుంచి పడిపోయిన కారణంగా అనేక మంది గీత కార్మికులు ప్రాణాలను కోల్పోతున్నారనే విషయాన్ని గమనించిన తమ ప్రభుత్వం వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలను చేపట్టిందని వెల్లడించారు. గీత కార్మికులకు ప్రస్తుతం ప్రత్యేకంగా అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాల ద్వారా కార్మికులు సులభంగా చెట్లను ఎక్కగలగడంతో పాటుగా ప్రమాదవశాత్తూ చెట్ల మీద నుంచి కిందకు పడిపోయే ప్రమాదం ఉండదని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కిట్ ధరించిన గీత కార్మికుడు ఎవరైనా ప్రమాదవశాత్తూ చెట్టు పై నుంచి జారిపోయినా కిందకు పడిపోకుండా ఆ కిట్ అతన్ని కాపాడుతుందని వివరించారు. ఈ కిట్ వినియోగంపై ప్రభుత్వం కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ నుంచి కల్లు గీత కార్మికులుగా లైసెన్స్ పొందిన వారికి మాత్రమే ఈ కిట్లను అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో గీత కార్మికులందరికీ ఈ కిట్లు అందేలా చూస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఇందిర,ఎక్సైజ్ శాఖ ఎస్ఐ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

# గల్ఫ్ చేసిన మేలు ఆడియో విడుదల

**వేములవాడ అక్టోబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**



ప్రవాసా భారతీయుడు కోరేపు మల్లేష్ రాసిన గల్ఫ్ చేసిన మేలు అనే ఆడియో ఆల్బమ్ పాటను ప్రముఖ సినీ సంగీత దర్శకులు వందే మాతరం శ్రీనివాస్ మ్యూజిక్ జత చేసి పాడారు. ఈ ఆడియో రిలీజ్ దుబాయ్ లో స్పార్క్ మీడియా ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాల వేదికగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కోరేపు మల్లేష్ మాటాడుతూ,మాది మేడిపల్లి మండలం,రాజ లింగం పేట గ్రామం, బ్రతుకు దెరువు కోసం దుబాయ్ వచ్చిన నాకు గల్ఫ్ ఎంతో నేర్పించింది, గల్ఫ్ జిందగీని పాటగా మలచి రాసాను,నేను రాసిన పాట వందే మాతరం శ్రీనివాస్ పాడటం నా అదృష్టం గా భావిస్తున్నాను అని మల్లేష్ చెప్పుకొచ్చారు .పాట ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన దుబాయ్ ప్రముఖులు తోట రాం కుమార్, సత్యం రాధారపు , మోతె రాములు, మనోజ్ పటేల్, సుతారి సత్యం, కొట్టాల సత్యనారాయణ గౌడ్ మరియు స్పార్క్ మీడియా అరుణ్ లకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం వందేమాతరం శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ యువకులకు గల్ఫ్ దేశాలు ఉపాధి నిచ్చాయి , ప్రవాసా భారతీయ కార్మికులకు ఇచ్చిన ఉపాధి గురించి చెపుతూ దుబాయ్ లోనే ఈ పాటను వీడియో చేయాలని,అందుకు కూడా మీరే ముందుండి మల్లేష్ కు సహకరించాలని వందే మాతరం శ్రీనివాస్ అక్కడ ఉన్న తెలుగు సంఘాలను ప్రత్యేకంగా కోరారు.కార్యక్రమంలో యూట్యూబ్ ఫెమ్ డాన్సర్ నాగ దుర్గ, రేడియో ఖుషి 92.2 ఎఫ్ ఎం టీమ్, టీ హెూమ్స్ రియల్ ఎస్టేట్ వైకుంఠ రావు , లావణ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి**



జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు 8వ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఉదయం ప్రాతః కాల పూజలతో మొదలుకొని అభిషేకం ప్రత్యేక పూజలు, దంపతుల చే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది.తలకొండ పల్లి %ఓజూ% ఛైర్పర్సన్ ఉప్పల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ, భక్తులకు బోజన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది.సాయంత్రం మహిళలచే దాండియా కోలాటాలు నిర్వహించడం జరిగింది .దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ శ్రీ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం , వాసవి క్లబ్, అవోప మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం...

**–నడక మనిషికి మేలు చేస్తుంది ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి...**

**మహబూబ్నగర్. అక్టోబర్ 10 (మన వార్త ప్రతినిధి )**




నడక మనిషికి మేలు చేస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ పట్టణం లోని ఎస్వీఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాక్ తాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఊపి వాక్ తాన్ ను ప్రారంభించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ, మంచి ఆరోగ్యం కోసం మంచి ఆహారపుటలవాట్లు, వ్యాయామం ముఖ్యం అని, ముఖ్యంగా మహిళలు వారి ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి అని ఆయన చెప్పారు. ప్రతి రోజూ కనీసం 30 నుంచి 40 నిమిషాలు నడకను అలవాటు చేసుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్విఎస్ డైరెక్టర్ రామిరెడ్డి, డాక్టర్ కె.జె.రెడ్డి, డాక్టర్ కృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల లో తొలగిపోనున్న వర్షపు నీటి కష్టాలు



జడ్చర్ల, అక్టోబర్ 10: జడ్చర్ల మున్సిపాల్టీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ.22.94 కోట్లను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ అర్బన్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించామని గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ డ్రైన్లు నిర్మిస్తామన్నారు. అలాగే పోచమ్మగుడి చెరువు నుంచి పాత బస్టాండ్ రోడ్డు, ఓల్డ్ బస్టాండ్ రోడ్డు నుంచి గౌడ ఫంక్షన్ హాల్, లక్ష్మీనగర్ కాలనీ నుంచి శ్రీనివాసనగర్, చర్చ్ నుంచి ఊర చెరువు, కావేరమ్మపేట సర్వీస్ రోడ్ నుంచి ఊరచెరువు వరకూ కూడా వర్షపు నీరు ప్రవహించే పెద్ద డ్రైన్లను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఈ తొమ్మిది డ్రైన్ల నిర్మాణం పూర్తయితే జడ్చర్ల పట్టణంలో వర్షపునీరు రోడ్లపై నిలబడి ప్రజలు ఇబ్బందులు పడే దుస్థితి ఉండదన్నారు.అలాగే 1 నుంచి 27 వరకూ ఉన్న మున్సిపల్ వార్డుల పరిధిలో మురికినీటి కాల్వలు, సిమెంటు రోడ్లను రూ. 7.44 కోట్లతో నిర్మిస్తామని వివరించారు. ఇది కాకుండా అసంపూర్తిగా ఉన్న జడ్చర్ల మున్సిపాల్టీ భవన నిర్మాణాన్ని రూ.1.50 కోట్లతో పూర్తి చేస్తామని తెలిపారు. జడ్చర్ల పట్టణాభివృద్ధికి నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యుటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో ఆర్జిత సేవలు నిలిపివేత..



**వేములవాడ, అక్టోబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం వేములవాడ తేదీ 11- 10 - 2024 మహార్నవమి, 12-10-2024 శనివారం దసరా సందర్భంగా స్వామివారి గర్భాలయంలో జరిగే భక్తులచే నిర్వహించబడు అభిషేకములు, అన్న పూజలు, ఆకుల పూజలు, పల్లకి సేవ,పెద్ద సేవ, కుంకుమ పూజలు ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## నార్లపూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నడికుడ అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** హన్మకొండ జిల్లా నడికుడ మండలం పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. వివిధ రకాల పువ్వులతో అందంగా బతుకమ్మలు పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఉత్సాహంగా సంతోషంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రపంచంలో అందరూ పువ్వులతో దేవతలును పూజిస్తే తెలంగాణలో పువ్వులనే దేవతగా పూజించే గొప్ప రాష్ట్రం తెలంగాణ అని సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని గ్రామంలో పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## సుధానపల్లి లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**హసన్ పర్తి అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుదనపల్లి గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు వివిధ రకాల పువ్వులతో అందంగా బతుకమ్మలు పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఉత్సాహంగా సంతోషంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామం లో అందరూ పువ్వులతో దేవతలును పూజిస్తే తెలంగాణలో పువ్వులనే దేవతగా పూజించే గొప్ప పండగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని మహిళలు కోరుకున్నారు గ్రామంలో పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహణ కు సహకరించిన గ్రామ సిబ్బంది కి ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు

## ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**గజ్వేల్ అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆటపాటలతో డీజే చప్పుళ్ళతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. పెత్తర అమావాస్య రోజున ఎంగిలిపూవుల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగియనున్నది. ప్రకృతితో మమేకమైన తెలంగాణ హిందూ జీవనం, ప్రపంచమంతా పూలతో దేవున్ని పూజిస్తే, తెలంగాణ ప్రజల ఆడపడుచులు పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ, అడపడుచులు ప్రకృతి వడిలో పూసిన తీరొక్క పూలను తెచ్చి బతుకమ్మను పేర్చి తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించి, పూలనే సాక్ష్యాత్తు దైవంగా కొలిచే ఈ పండుగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, బంతి, చామంతి ఇలా రకరకాల పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలతో డీజే మోతలతో, ఆడపడుచులు చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను గంగమ్మ ఒడిలో కలువంగా ఆడబిడ్డల ఆనంద దీపా మై కనువిందు చేసే ఈ బతుకమ్మ పండుగ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జూలపల్లి శాఖ మహాసభ




మహమ్మదాబాద్ మండలం జూలపల్లి శాఖ మహాసభ శివ అధ్యక్షతన జరిగింది మహాసభ కంటే ముందు పార్టీ జెండాను సిపిఎం రాష్ట్ర నాయకులు కే గోపాల్ ఎగరవేశారు . ఇటీవల కాలంలో మరణించిన సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, లక్ష్మీ దేవమ్మ తదితరులకు నివాళులర్పించారు. మహాసభకు సంబంధించిన మూడు సంవత్సరాల కార్యక్రమంలో నివేదికను రాజు ప్రవేశపెట్టారు. మహాసభ నిర్దేశించి సిపిఎం రాష్ట్ర నాయకులు కే గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు మాట్లాడుతూ, జూలపల్లి లో,మండలంలో రైతుల సమస్యల పైన, కార్మికుల సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్వహించి వారికి అండగా నిలిచామన్నారు. మహాసభల చేసిన తీర్మానాల్లో ముఖ్యమైనవి రాబోయే కాలంలో గ్రామంలో జూలపల్లి నుంచి కంచర్ల గేటు వరకు రోడ్డు వేయాలని, మహబూబ్నగర్ పాదయాత్ర నిర్వహించాలని,రైతు పొలాల్లో ఉన్న అటువంటి కరెంటు తీగలు తొలగించాలని,గత రెండు సంవత్సరాలుగా ట్రాన్స్ఫర్ ల కోసం డీడీలు కట్టిన రైతులకు ట్రాన్స్ఫర్లు ఇవ్వలేదు, వీటిపై ఉద్యమాలు నిర్వహించాలని,అదేవిధంగా ఊర చెరువు దగ్గర తండాలకు పోవడానికి ఇబ్బందిగా ఉన్నందున అక్కడ కల్వర్టు నిర్మించాలని,తీర్మానించడం జరిగింది. ఈ సమస్యలపై రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్మించాలని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం మతంతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, రాజకీయ లబ్ధి పొందినందుకు నిరంతరం ప్రయత్నం చేస్తుందని, బిజెపి కుటిల రాజకీయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. దేశవ్యాప్తంగా, పేదలు దళితులపై దాడులు దాడులను అరికట్టేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కోరారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలోని సమస్యలు పరిష్కరించాలని, రైతుబంధు రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామంలోని సమస్యలపై పార్టీలకతీతంగా ప్రజలందరూ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలని అన్నారు . ఈ మహాసభలో అంజయ్య నారాయణ,బాల్ రెడ్డి, పాండు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ప్రాణరక్షణకు ప్రత్యేక కిట్లు



**-తొలిసారిగా అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**

**-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి...**

**జడ్చర్ల, అక్టోబర్ 10:** తమ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంద, వారి ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడంతో పాటుగా గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయనిరీతిలో గీత కార్మికుల ప్రాణ రక్షణ కోసం రక్షణ కవచాలను కూడా అందిస్తోందని తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీత కార్మికులకు 'కాటమయ్య రక్షణ కవచాల'ను పంపిణీ చేసారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కూడా గీత కార్మికుల సంక్షేమాన్ని గురించి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కారణంగానే అనారోగ్యంతో ఉన్న గీత కార్మికులు కళ్లు తిరిగి చెట్ల మీద నుంచి జారిపోయినా, ప్రమాదవశాత్తూ చెట్ల నుంచి కిందకు పడిపోయి మరణించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. చెట్లపై నుంచి పడిపోయిన కారణంగా అనేక మంది గీత కార్మికులు ప్రాణాలను కోల్పోతున్నారనే విషయాన్ని గమనించిన తమ ప్రభుత్వం వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలను చేపట్టిందని వెల్లడించారు. గీత కార్మికులకు ప్రస్తుతం ప్రత్యేకంగా అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాల ద్వారా కార్మికులు సులభంగా చెట్లను ఎక్కగలగడంతో పాటుగా ప్రమాదవశాత్తూ చెట్ల మీద నుంచి కిందకు పడిపోయే ప్రమాదం ఉండదని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కిట్ ధరించిన గీత కార్మికుడు ఎవరైనా ప్రమాదవశాత్తూ చెట్టు పై నుంచి జారిపోయినా కిందకు పడిపోకుండా ఆ కిట్ అతన్ని కాపాడుతుందని వివరించారు. ఈ కిట్ వినియోగంపై ప్రభుత్వం కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ నుంచి కల్లు గీత కార్మికులుగా లైసెన్స్ పొందిన వారికి మాత్రమే ఈ కిట్లను అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో గీత కార్మికులందరికీ ఈ కిట్లు అందేలా చూస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఇందిర,ఎక్సైజ్ శాఖ ఎస్ఐ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## మున్సిపల్ వర్కర్స్ కి బట్టలు పెట్టి పండుగ ఖర్చులు ఇచ్చిన మాజీ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి ఇందిరా దంపతులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్10 (మన వార్త ప్రతినిధి)** బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా 23వ వార్డు కూలీ లైన్లో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్ కు వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వై. ఇందిర దంపతులు మున్సిపల్ వర్కర్స్ ను వారి ఇంటికి ఆహ్వానించి బట్టలను పెట్టి మరియు పండగ రోజు ఖర్చుకు ఆర్థిక సహాయాన్ని అందించి మున్సిపల్ కార్మికులకు మరియు వార్డ్ ప్రజలకు పెద్దలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలపటం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ కౌన్సిలర్ దంపతులకు శుభాకాంక్షలు చెప్పి వారిని కూడా అభినందించడం జరిగింది

## రోడ్డు ప్రమాదంలోమృతి చెందినకుటుంబాలను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలి



**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 10(మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం: ప్రయోజకులై కుటుంబాన్ని ఆదుకోవాల్సిన యువకులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన యువకులు బానోత్ సంతోష్ (24), గుగులోత్ మనోహర్ (22) మృతదేహాలకు గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులు, బంధువులను పొరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. యువకుల మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు ప్రమాదంలో మృతి చెంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రధాన రోడ్లలు అందుకు సంబందించిన సిగ్నల్సును ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మృతిచెందిన యువకుల కుటుంబాలను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఆదుకోవాలని కోరారు.ఆయనవెంట మనుబోతుల సత్యనారాయణ.లావుడ్య వినాయక్ తదితరులు వున్నారు.